రాజన్న సేవలను ఎన్నటికీ మరువలేం

- ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు కైలే, డీఎన్నార్
- వాడవాడలా వైఎస్సార్‌కు నివాళి
- పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాల నిర్వహణ


గుడివాడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ బాలశౌరి, నాయకులు


కైకలూరులో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ప్రజాప్రతినిధులు

గుడివాడటౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలను ఎన్నటికీ మరువలేమని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్, దూలం నాగేశ్వరరావు అన్నారు. గుడివాడ, పామర్రు, కై కలూరు నియోజకవర్గాల వ్యాప్తంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. గ్రామ గ్రామాన మహానేత వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు నేతలు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ముందుగా గుడివాడ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎంపీ బాలశౌరి వైఎస్సార్ విగ్రహానికి, అనంతరం స్థానిక వర్ల వీధిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు మాట్లాడే 14 కోట్ల మంది గుర్తుపెట్టుకునే ఏకై క నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమానికి ఏవిధంగా పని చేయాలి అనే అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టి, పాలన అందించారని చెప్పారు. ప్రజల కనీస అవసరాలైన వైద్యం, విద్య, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తొలుత ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి ప్రపంచానికే ఒక ఆదర్శ నాయకునిగా నిలిచారన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీనుకు ఎంపీ బాలశౌరి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, నాయకులు ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, వెంపటి సైమన్, మాజీ కౌన్సిలర్ జ్యోతుల సత్యవేణి, అల్లం సూర్యప్రభ, నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

నందివాడ మండలంలో..

నందివాడ మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుమ్మలపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పి.అమృతబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మురళి, బల్రే జోసఫ్ తంబి పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండెచప్పుడు వైఎస్సార్

కైకలూరు: అపర భగీరథుడు, తెలుగు ప్రజల గుండెచప్పుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూపం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ ఆధ్వర్యంలో కైకలూరు సంత మార్కెట్ వద్ద 23 అడుగుల వైఎస్ విగ్రహానికి గజమాల వేసి శనివారం నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ ఆకస్మిక మరణం తెలుగు ప్రజలకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందన్నారు. ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ, ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. సీఎం ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో గెలిచే నియోజకవర్గాల్లో కైకలూరు నియోజకవర్గం ముందు వరుసలో ఉంటుందన్నారు. ఇటీవల ముదినేపల్లి మండలం వణుదుర్రు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థిని అధిక మెజార్టీతో ప్రజలు గెలిపించారన్నారు. ఇదే ఒరవడి కొనసాగుతోందన్నారు.

పార్టీ విజయమే లక్ష్యం..

ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్ర వల్ల ఆ పార్టీకి ప్రయోజనం ఉండదన్నారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అనంతరం ప్రజలకు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఎంపీపీలు అడివి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, కై కలూరు జెడ్పీటీసీ కురెళ్ళ బేబీ, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, ఏఎంసీ చైర్మన్లు దండే పుష్పలత, ఐనాల బ్రహ్మాజీరావు, వైస్ ఎంపీపీలు మహ్మద్ జహీర్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు కొండరాజు, రవికుమార్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు, బత్రాజు శివాజీ, గుమ్మడి వెంకటేశ్వరారావు, తిరుమాని రమేష్, సర్పంచ్‌లు నవరత్న కుమారి, ఉలిసి వసంతకుమారి, ఉప్పలపాటి నాగమణి, దుట్టా మణి, జయమంగళ కాసులు, గండికోట ఏసుబాబు, బత్తిన ఉమామహేశ్వరరావు, అనపర్తి ఏడుకొండలు, ఎంపీటీసీలు సాధు కొండయ్య, నాయకులు చేబోయిన వీర్రాజు, గుడివాడ వీర రాఘవయ్య, చెన్నంశెట్టి కోదండరామయ్య, గోత్రు పాట్రిక్‌పాల్, పంజా రామారావు, మోకా రామకృష్ణ, నిమ్మల సాయి, ఉప్పలపాటి జయదేవ్ పాల్గొన్నారు. వేమవరప్పాడు గ్రామంలోని వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. సర్పంచ్ నున్న రాంబాబు, ఉప సర్పంచ్ జాజుల రాజు, బోడవుల శ్రీను, కూరెళ్ల శ్రీను, నున్న శ్రీను. బోదవుల సత్యం, రాముడు, జగన్ పాల్గొన్నారు.

ముదినేపల్లి మండలంలో..

వైఎస్ వర్ధంతి కార్యక్రమాలను మండలంలో శనివారం నిర్వహించారు. అల్లూరు, చిగురుకోట గ్రామాల్లోని వైఎస్ విగ్రహాల వద్ద ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహానేత వైఎస్సార్ పాలనలో రాష్ట్రంలో అనేక విప్లవాత్మక మార్పులు జరిగాయన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య, పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు, రైతన్నలకు పలు సంక్షేమ పథకాలు అమలులోకి తెచ్చిన ఘనత వైఎస్‌కే దక్కుతుందన్నారు. వైఎస్ విగ్రహాలకు ఎమ్మెల్సీతో పాటు పార్టీ నేతలు నివాళులర్పించారు. హౌసింగ్ బోర్డు డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, సర్పంచ్ శీలం రామకృష్ణ, నాయకులు మోత్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, షేక్ అల్లాభక్షు, బత్తిన కిషోర్, గులిపల్లి శ్రీనివాసరావు, కుర్మా మైనర్‌బాబు పాల్గొన్నారు. వడాలి సెంటర్‌లోని వైఎస్ విగ్రహం వద్ద పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఈడే స్వామి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు మరీదు హనుమంతు, మద్రివాడ వీరారెడ్డి, సుధాకరరెడ్డి, ఉడతా వెంకటేశ్వరరావు, గొంతు వెంకటరమణ పాల్గొన్నారు. వైవాకలో సొసైటీ అధ్యక్షుడు పైడిపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

మండవల్లి మండలంలో..

మండవల్లిలో వైఎస్ విగ్రహం వద్ద వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు వైఎస్ చేసిన మేలు మరవలేనిదన్నారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి చేబోయిన వీర్రాజు, సర్పంచ్ మెండా ఝాన్సీ, స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, మెండా సురేష్, ఎంపీటీసీ కమదన నాయనబాబు, మాజీ సర్పంచ్ గుడివాడ తమ్మిస్వామి, జంగం రాందాసు, గొట్టాపు నాగేశ్వరరావు, పెడసనగంటి కనకాచారి, వట్టిప్రోలు ఆనందదాసు పాల్గొన్నారు.


కలిదిండిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఉమామహేశ్వరరావు, నాయకులు

కలిదిండి మండలంలో..

మరువరాని మహానేత రాజశేఖర్‌రెడ్డి అని కలిదిండి ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు అన్నారు. వైఎస్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కలిదిండి, ఇంద్ర కాలనీ, మార్కెట్ యార్డ్, మిలటరీ పేట వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీరావు, సర్పంచ్ ముసిముక్కు మారుతీ ప్రసన్న, ఎంపీటీసీ నీలి సుమన్, నాయకులు ఛాన్, కందుల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ చాంద్‌బాషా, సర్దార్, జీవరత్నం, పద్మారావు, మురళి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జననేతకు ఘన నివాళి

పామర్రు: సంక్షేమ పథకాల సృష్టికర్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలను నేటి తరం నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూడలి వద్ద, చిన్న పాలకేంద్రం వద్ద, ఎలమర్రు రోడ్డులోని వైఎస్ విగ్రహాలకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ.. వైఎస్ మరణించి 14 ఏళ్లు గడుస్తున్నా ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరాభిమానాలు రోజు రోజుకు పెరుగుతున్నారన్నారు. ఇదే తరహాలో పాలనను వైఎస్ తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీలు టి.శ్రీనివాసరావు, మండల రైతు సలహామండలి అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ముప్పిడి సురేష్ రెడ్డి, సర్పంచ్ కె.కస్తూరి, నాయకులు దొంతిరెడ్డి శ్రీరామిరెడ్డి, కాకర్ల వెంకటేశ్వరరావు, కాకర్ల శివ, బుజ్జి, కె.రాణి, ఏ శ్రీహరి, కొడాలి సురేష్, కె.శ్రీనివాసరావు, ఎస్.సాంబిరెడ్డి, కె.పెద వెంకటేశ్వరరెడ్డి, సింహా పాల్గొన్నారు. స్థానిక రెల్లి సంఘం ఆధ్వర్యంలో సంఘ నాయకులు ధనాల నాగేంద్రరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనాల కృపావతి సౌజన్యంతో వైఎస్ మందిరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వైఎస్ చిత్రపటానికి ఎమ్మెల్యే కైలే నివాళులర్పించారు. కార్యక్రమంలో ధనాల నాగేంద్రరావు పాల్గొన్నారు. జమీగొల్వేపల్లి పీఏసీఎస్ బ్యాంక్‌లో గ్రామ పార్టీ సీనియర్ నాయకుడు వల్లభనేని బుల్లిబాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో వల్లభనేని రమేష్‌బాబు, వి.నాగేశ్వరరావు, పొట్లూరి మధు, పొట్లూరి శ్రీకాంత్, కొల్లి గోపాలకృష్ణ, కొల్లి నాయుడమ్మ, కె.సంతోషం, చిన్ను పాల్గొన్నారు. నిభానుపూడి గ్రామంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, నాయకుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.


పామర్రు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వైఎస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కైలే

ప్రజల గుండెల్లో వైఎస్సార్ పదిలం

పామర్రు: ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరకాలం పదిలంగా ఉంటారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విగ్రహాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల రూపశిల్పి వైఎస్సార్ అన్నారు. వైఎస్ ఆశయ సాధన కోసం అందరం కలిసి కృషి చేయాలని చెప్పారు. ఎంపీపీ అశోక్‌కుమార్, జెడ్పీటీసీ స్వరూపరాణి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దొంతిరెడ్డి కవిత, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, వెంకటేశ్వరమ్మ, సురేష్‌రెడ్డి, శ్రీరామిరెడ్డి, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, అప్పిరెడ్డి, ఆరేపల్లి శ్రీహరి, ఫణీంద్రరెడ్డి, ధనాల కృపావతి, సజ్జా సుబ్రహ్మణ్యం, మున్నంగి సత్యనారాయణ రెడ్డి, కొడాలి సురేష్, ఎన్ సాంబిరెడ్డి, కె కోటేశ్వరరావు, దీపు, రెడ్డిబాబు, సూరవరపు కృష్ణ, సర్పంచ్ ఉప సర్పంచ్ కస్తూరి, బాల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: స్థానిక వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే కైలే నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. శనివారం ఉదయం ఎంపీపీ గోగం సురేష్ వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మరువరాని మహానేత వైఎస్సార్

కూచిపూడి(మొవ్వ): మరువరాని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, వైఎస్సార్ ఆశయ సాధనకై పాడు పడుతున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో తాము భాగం కావటం అదృష్టమని ఎమ్మెల్యే కైలే అన్నారు. మొవ్వ గ్రామంలో, కూచిపూడి–పెదపూడి ప్రధాన కూడలిలోని వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. మహానేత పాలనను స్మరించుకున్నారు. కూచిపూడి–పెదపూడి ప్రధాన కూడలిలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, పార్టీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు, వృద్ధులకు పండ్లు, పులిహోరను పంపిణీ చేశారు. అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: పమిడిముక్కల, వీరంకిలాకు సెంటర్లలోని వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ గుర్విందపల్లి వంశీ, మండల సచివాలయాల కన్వీనర్ పరసా జగన్, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ మారపాక మహేష్, పార్టీ నాయకులు పాతూరి చంద్రపాల్, యేనుగ మస్తాన్‌రావు, మన్నే కిషోర్, బొల్లా రాంబాబు, ఇమడాబత్తిన తిరుమలరావు పాల్గొన్నారు. కపిలేశ్వరపురం, ఐనపూరు గ్రామాల్లో పార్టీ నాయకులు వైఎస్ చిత్రపటాలకు నివాళులర్పించారు.


అల్లూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ, నాయకులు


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కైలే


తుమ్మలపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు


మండవల్లిలో నాయకుల నివాళి


జమీగొల్వేపల్లిలో నివాళి


వీరంకిలాకులో నివాళులర్పిస్తున్న నాయకులు


బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యం


తోట్లవల్లూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కైలే, నాయకులు

తోట్లవల్లూరు: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్సార్ చేసిన సేవలను ఎన్నటికీ మరువలేమని ఎమ్మెల్యే కైలే అన్నారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను మండల వ్యాప్తంగా శనివారం నిర్వహించారు. తోట్లవల్లూరు మార్కెట్ సెంటర్, ఎస్సీ వాడ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు ఎమ్మెల్యే కైలే నివాళులర్పించటంతో పాటు రాష్ట్రాభివృద్ధికి, పేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజా మణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ పెనుమత్స రాధిక, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, నాయకులు యార్లగడ్డ శివయ్య, పీఎస్ కోటేశ్వరరావు, సోలే నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

గుడివాడటౌన్: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ అన్నారు. పట్టణంలోని పలు మసీదుల్లో హర్ దిల్ మే వైఎస్సార్ హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ముస్లింలకు అందజేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల కరపత్రాలను ముస్లిం మతపెద్దలకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ముస్లింల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరికీ రూ.80 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారని చెప్పారు. ప్రతి ముస్లిం సోదరుడు వైఎస్ జగన్ మోహనరెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనార్టీసెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ, కార్యదర్శి రజక్ బాషా, తాజుద్దీన్, సాలేహా, ఆలీ, అజీమ్, షమ్ము పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఆయూబ్‌ఖాన్

ఎమ్మెల్యే నాని సొంత నిధులతో రహదారికి మరమ్మతులు

గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలం జనార్ధనపురం గ్రామ శివారు నూతులపాడు గ్రామానికి వెళ్లే రహదారి మరమ్మతు పనులను వైస్ ఎంపీపీ కొప్పుల జయరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిలో గోతులు ఏర్పడి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా స్పందించిన ఆయన సొంత నిధులతో మరమ్మతు పనులు చేయిస్తున్నారన్నారు. గ్రామ ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే నాని నిధులు వెచ్చించారని తెలిపారు. కార్యక్రమంలో శివాజి, కృష్ణారెడ్డి, బాలయ్య, భాస్కరరెడ్డి, రమేష్, నిర్మలా పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ జయరాజు, నాయకులు

గ్యాస్, పెట్రోల్ ధరలు మరింత తగ్గించాలి

గుడివాడటౌన్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని సీపీఎం పట్టణ కమిటీ సభ్యురాలు బసవ అరుణ అన్నారు. స్థానిక 33వ వార్డులో మహిళలు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ సీపీఎం పిలుపు మేరకు ఆరు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా నేడు గ్యాస్ ధరల పెంపుపై మహిళలను చైతన్యపరుస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్యాస్ గతంలో రూ 1100 పైచిలుకు అమ్మిన కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రూ.200 తగ్గించి ప్రజలను మభ్యపెడుతుందన్నారు.

కార్నియాల సేకరణ

గుడివాడటౌన్: కొనకళ్ల సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్నియాలు సేకరించినట్లు ట్రస్ట్ చైర్మన్ సీతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన పామర్తి సత్యనారాయణ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యుల అనుమతితో కార్నియాలు సేకరించామన్నారు. తాడిగడపలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి కార్నియాలు అందజేశామని చెప్పారు.

క్లుప్తంగా

రేపు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

ముదినేపల్లిరూరల్: మండలంలోని అల్లూరులో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీగంగాభవానీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ సోమవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మ వారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. పరిసర గ్రామాల ప్రజలు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కైకలూరు: కైకలూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నామని ప్రిన్సిపాల్ ఎస్.రవీంద్ర శనివారం తెలిపారు. బోటనీ, సివిల్ ఇంజినీరింగ్/కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ(సీటీ), ఒకేషనల్ రెండు కోర్సులకు అధ్యాపక పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు పీజీ అర్హత సాధించి, కనీసం 50 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. మరిన్ని వివరాలకు 94907 31973 సెల్ నంబరులో సంప్రదించాలని సూచించారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

తోట్లవల్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఎంపీడీఓ తుంగల స్వర్ణలత శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. తోట్లవల్లూరు, ఐలూరు, దేవరపల్లి, కనకవల్లి గ్రామాలకు సంబంధించి ఒక్కో పోస్టు ఖాళీగా ఉంది. ఆయా పోస్టులకు ఐదుగురు అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మండల పరిషత్ కార్యాలయ ఏఓ ఉషారాణి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు బీవీఆర్ ట్రస్ట్ సాయం



తోట్లవల్లూరు: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీవీఆర్ యూత్ అధ్యక్షుడు మరీదు జలధర శ్యామ్ సూచించారు. మండలంలోని గరికపర్రులో బీవీఆర్ యూత్ ఐదో వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు బొమ్మారెడ్డి వెంకటరెడ్డి దాతృత్వంతో గ్రామానికి చెందిన పేద విద్యార్థులు బోలెం లోహిత ఇంటర్మీడియెట్ విద్యకు రూ.15 వేలు, ఆరేపల్లి భాను, భవ్య పాఠశాల విద్యకు రూ.46 వేలను శ్యామ్ అందజేశారు. దాత వెంకటరెడ్డికి విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీవీఆర్ యూత్ కార్యదర్శి సుబ్బారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను సద్వినియోగం చేసుకోవాలి



ముదినేపల్లిరూరల్: గ్రామీణ ప్రాంత ప్రజలు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని పెదగొన్నూరులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి జగనన్న ముందుచూపుతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రధానంగా గర్భిణులు, బాలింతలకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీపీకి వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి కార్యక్రమ ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. సర్పంచ్ తాడంకి శిరీష, ఎంపీటీసీ తుమ్మలచర్ల ఏసు, సొసైటీ అధ్యక్షుడు శ్రవణం పూర్ణచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోత్రు ఏసుబాబు, బత్తుల ప్రసాద్, కోటప్రోలు వెంకట సుబ్బారావు, బత్తుల దుర్గాప్రసాద్, దివి సతీష్, పేతు రాజా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



కైకలూరు: మండలంలో వరహాపటనం – సీతనపల్లి గ్రామాల పొలిమేర సమీపంలో ఉప్పుటేరు వెళ్లే రహదారిలో విద్యుత్ తీగలు ప్రమాదభరితంగా మారాయి. తీగలకు చెట్టు కొమ్మలు ఎండిపోయి పడటానికి సిద్ధంగా ఉన్నాయి. దీంతో వాహనదారులు భయం భయంగా ప్రయాణిస్తున్నారు. విద్యుత్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

బహిరంగ వేలం నోటీసు

పామర్రు మండలములోని జమీదగ్గుమిల్లి గ్రామమునందు గల 2 గదుల మండల ప్రజాపరిషత్ పాఠశాల భవనము శిథిలావస్థకు చేరి కూలిపోవుటకు సిద్ధంగా వున్నందున ది. 11-9-2023 మధ్యాహ్నం గం॥ 3-00 లకు వేలంపాట నిర్వహించుటకు నిర్ణయించడమైనది. వేలంపాటలో పాల్గొనదలచిన వారు రూ. 1,000/-లు చొప్పున ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజాపరిషత్, పామర్రు